




# వార్త మిత్ర


తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మార్చి 13, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణాకు ఐకాన్

1000 కోట్లతో అభివృద్ధికీ రూట్ మ్యాప్

నిధులు మంజూరు చేయడం అభినందనీయం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తమ్ ధన్యవాదాలు



## అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

ప్రజాప్రతినిధులకు మంత్రి పొంగులేటి హితవు

## హాలీవుడ్‌తో పోటీపడుతున్న



# టాలీవుడ్

తెలుగు సినిమాకు అంతర్జాతీయస్థాయి పెరుగుతోందన్న సీఎం రేవంత్

కోకాపేట్‌లో 'అల్లు సినిమాస్' థియేటర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

బాలీవుడ్‌తో పోలికల కాలం ముగిసిందన్న వ్యాఖ్య

సాంకేతికతతో వేగంగా ఎదుగుతున్న సినీ పరిశ్రమపై ప్రశంసలు

ప్రభుత్వం నుంచి చిత్రసీమకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్న హామీ

ప్రేక్షకులను ఆకట్టుకునే నూతన ప్రమాణాలతో నిర్మించిన థియేటర్

హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమ ఇప్పుడు హాలీవుడ్‌తో పోటీ పడే స్థాయికి ఎదిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో తెలుగు సినిమాలను బాలీవుడ్‌తో పోల్చుకునే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు టాలీవుడ్ చిత్రాలు ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని అన్నారు. కోకాపేట్‌లో నిర్మించిన 'అల్లు సినిమాస్' థియేటర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి తెలుగు సినిమా పరిశ్రమ సాధించిన ప్రగతిని ప్రశంసించారు. దేశంలో ముందువరుసలో నిలిచే సినీ పరిశ్రమగా టాలీవుడ్ ఎదిగిందని ఆయన తెలిపారు. ఉత్తమ కథలతో, అత్యాధునిక సాంకేతిక విలువలతో రూపొందుతున్న చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని చెప్పారు. 'బాహుబలి', 'కల్కి', 'అరుంధతి' వంటి చిత్రాలు తెలుగు సినిమాకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చాయని పేర్కొన్నారు. ఆ సినిమాల నిర్మాణ విలువలు, సాంకేతిక నైపుణ్యం ప్రపంచ స్థాయిలో నిలిచాయని చెప్పారు. కలెక్షన్ల పరంగా కూడా తెలుగు సినిమాలు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడుతున్నాయని అన్నారు. సినిమా రంగం సాంకేతికంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని సీఎం తెలిపారు. కొత్త కథలు, కొత్త ఆలోచనలు, ఆధునిక చిత్రీకరణ పద్ధతులు ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయని అన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న థియేటర్లు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్నాయని చెప్పారు. కోకాపేట్‌లో నిర్మించిన 'అల్లు సినిమాస్' కూడా అలాంటి ఆధునిక సౌకర్యాలతో కూడిన థియేటర్‌గా నిలుస్తుందని అన్నారు. తాను చిన్నప్పటి నుంచే సినిమాలకు అభిమానినని సీఎం చెప్పారు. ముఖ్యంగా నటుడు కృష్ణకు తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. కాలేజీ రోజులలో తమ ప్రాంతంలో సినిమా థియేటర్లు లేకపోవడంతో

(మిగతా 2వ పేజీలో)



## గ్యాస్ కొరతతో హోటళ్లు మూత

హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణం

ఆర్టీసీ క్రాస్‌రోడ్ బావర్చి మూసివేత

ప్యారడైజ్ హోటల్ కూడా అదే దుస్థితి

బ్లాక్ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు

## రేపటి నుంచి పదోతరగతి పరీక్షలు

అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన

ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి



## దేశంలో గ్యాస్ సంక్షోభం

కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ


పరిస్థితులపై అధికారుల సమీక్ష..

గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన

పార్లమెంటు నుంచి బయటకు చేరిన నిరసనలు

మకరద్వారం ముందు విపక్ష ఎంపిల నిరసన ప్రదర్శన




## త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్‌పై దృష్టి

ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి



# హార్మోజ్ జలసంధి మూసే ఉంచుతాం

అమెరికాపై ప్రతీకార దాడులు ఆగవు.. పొరుగుదేశాలు అమెరికా స్థావరాలు మూసేయాలి

ఇరాన్ కొత్తనేత మొజ్తబా ఖమేనీ తొలి ప్రకటన

ప్రసారం చేసిన ఇరాన్ టెలివిజన్

యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే


అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం

ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం

ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం

పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు



**టెహ్రాన్ :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చిన వేళ ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ సంచలన ప్రకటన విడుదల చేశారు. హోర్ముజ్ జలసంధిని మూసే ఉంచుతామని అన్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను తన తండ్రి అయతొల్లా అల్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా అమెరికా-ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచే చర్యగా అభివర్ణించారు. ఆయన ప్రకటనను ఇరాన్ టెలివిజన్ ప్రసారం చేసింది. మొజ్తాబా మాత్రం కెమెరా ముందుకు రాలేదు. ఇరాన్ సుప్రీం నేతగా ఎన్నికైన తర్వాత ఆయన అధికారిక ప్రకటన విడుదల చేయడం ఇదే మొదటిసారి. మధ్యప్రాచ్యంలో శత్రులక్ష్యాలపై దాడులు

(మిగతా 2వ పేజీలో)

## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి

# డా. రమేష్‌సాగర్‌కు ప్రత్యేక ఆహ్వానం

### శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేద్దాం: డా. రమేష్ సాగర్



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ లెక్చరర్ కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను భారతీయం చైర్మన్ రమేష్ సాగర్ కు ఆహ్వాన పత్రాన్ని అందించిన లెక్చరర్స్ కాలనీ హయత్నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న సీతారాముల కల్యాణానికి ఆలయ కమిటీ సభ్యులు భారతీయ సనాతన గృహాన్ని సందర్శించి చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ గారిని వారి యాజమాన్యాన్ని ఆహ్వానించారు.ప్రతి సంవత్సరం లానే భారతీయశీ నుండి కొంత ద్రవ్యాన్ని కూడా వారు సమర్పించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొళలి గోపాల కృష్ణ ప్రధాన కార్యదర్శి కట్టా నర్సిరెడ్డి గారితో కలిపి చాల క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత నరేష్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ అనుచరుడు నరేష్ జన్మదినం సందర్భంగా గురువారం కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కార్యకర్తలు శాలువాలతో సత్కారించి కేక్ కట్ చేసి నరేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేష్ ఆయురారోగ్యాలతో పాటు పార్టీ లో మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్ ( టీంకు ) పవన్, అంబు, నాగరాజు, పిల్లి అనిల్, సాయి,పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి కార్పొరేటర్‌గా బరిలోకి దేవరకొండ బాలకృష్ణ ప్రజా సంఘాల హర్షం



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సైబరాబాద్ నగరంలోని గచ్చిబౌలి డివిజన్‌లో ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు వస్తున్న యువ నాయకుడు దేవరకొండ బాలకృష్ణ తన స్థిరమైన ఉద్యోగాన్ని వదిలి రాజకీయాలలోకి అడుగు పెట్టడం విశేషంగా మారింది. నానకరామ్‌గూడలోని కెనరా బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆయన, ప్రజలకు మరింత దగ్గరగా ఉండి సేవ చేయాలనే సంకల్పంతో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేయడం గచ్చిబౌలి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన దేవరకొండ బాలకృష్ణ, ఆ పార్టీ తరఫున గచ్చిబౌలి కార్పొరేటర్ పదవికి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ..ప్రజాసేవ చేయాలనే తపన తనను ఈ నిర్ణయం తీసుకునేలా చేసిందన్నారు. ఉద్యోగం ద్వారా పరిమిత స్థాయిలో మాత్రమే సేవ చేయగలిగానని, కానీ ప్రజాప్రతినిధిగా మారితే ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా గచ్చిబౌలి ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, కాలనీలలో మౌలిక వసతుల లోపం, డ్రైనేజ్ సమస్యలు, పార్కులు, పచ్చదనం పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. గచ్చిబౌలి ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పలు కాలనీలలో ఇంకా మౌలిక సదుపాయాల కొరత ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శక పాలన అందించడం తన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ ప్రయాణానికి ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు అయిన పారదర్శకత, అవినీతి రహిత పాలన, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలు తనను బలంగా ప్రభావితం చేశాయని దేవరకొండ బాలకృష్ణ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని, గచ్చిబౌలి అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. స్థిరమైన బ్యాంకు ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ కోసం రాజకీయాలలోకి రావడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులుఅభిప్రాయ పడుతున్నారు. ప్రజల మద్దతుతో గచ్చిబౌలి డివిజన్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో దేవరకొండ బాలకృష్ణ తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిం చారు. ప్రజా సంఘాల ప్రతినిధులు ఆయన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## 14నుంచి పదోతరగతి పరీక్షలు

ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

## దేశంలో గ్యాస్ సంక్షోభం

న్యూఢిల్లీ,మార్చి12(ఆర్ఎన్ఎ): పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వశాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గృహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గృహ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, ఢిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయి' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది. 'మోడీజి –ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

ఉదయం 8 గంటలకే సూరీడు సుర్రుమంటున్నాడు. రాయలసీమ, గోదావరి జిల్లాల్లో ఎండలు తీవ్రం అవుతున్నాయి. తెలంగాణతో పాటు హైదరాబాద్ నగరంలో కూడా ఎండలు దంచికొడుతున్నాయి. భానుడి భగభగలతో నగర ప్రజలు విలవిల్లాడుతున్నారు. ప్రస్తుతం 40–42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే.. ముందు ముందు పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి రాకుండా చూసుకోవాలి. రోజుకు తప్పని సరిగా నాలుగు లీటర్ల నీరు తాగితే డీహైడ్రేషన్ నుంచి బయట పడవచ్చు. పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా పలుచని నూలు వస్త్రాలు ధరింపజేయాలి.ఉదయం 9 గంటలకే ఎండ వేడిమి అధికం కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. అతి ముఖ్యమైన పని ఉంటేనే బయటకు వస్తున్నారు.

# హార్మోజ్ జలసంధి మూసే ఉంచుతాం

కొనసాగిస్తామని కూడా మొజ్తాబా హెచ్చరించారు. అమెరికా స్థావరాలను మూసివేయాలని ఆయా దేశాలకు పిలుపునిచ్చారు. లేనిపక్షంలో దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. అమెరికా–ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ ప్రజలు చిందించిన రక్తం, ముఖ్యంగా మినాబ్‌లో జరిగిన పాఠశాల బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకారం తీర్చుకునే విషయంలో వెనుకంజ వేసేది లేదన్నారు. యుద్ధంలో శత్రువులు కలిగించిన నష్టానికి ఇరాన్ పరిహారం కోరుతోందని మొజ్తాబా అన్నారు. పరిహారం చెల్లించని పక్షంలో అంతే మొత్తాన్ని వాళ్ల ఆస్తుల నుంచి తీసుకుంటుందని, అది సాధ్యం కాకుంటే అంతే మొత్తంలో ఆస్తులకు నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత కష్టకాలంలో దేశంలోని ప్రజలు, సంస్థలు కలిసికట్టుగా ఉండాలని, అమెరికా చెబుతున్న అబద్దాలను తిప్పికొట్టాలని, జాతీయ సమైక్యతను చాటుకోవాలని కోరారు. ఇరాన్ అమరవీరుల ప్రతీకారం తీర్చుకుంటామని మెజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను మూసివేయాలని పిలుపునిచ్చారు.గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో అమెరికా, హోర్ముజ్ జలసంధిపై కఠినమైన వైఖరిని ప్రస్తావించారు. 'ఈ ప్రాంతంలోని అన్ని అమెరికా స్థావరాలను వెంటనే మూసివేయాలి, లేకపోతే వాటిపై దాడి కొనసాగుతుంది' అని హెచ్చరించారు. కాగా, దాడుల్లో గాయపడి ఇప్పటి వరకు బయటకు కనిపించని సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీ ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో ఒక ప్రెజెంటర్ వినిపించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత కొనసాగించాలని ఒక లెవరేజ్ సాధనంగా అది ఉండాలని ఆయన అన్నారు. పొరుగు దేశాల పట్ల ఇరాన్ విధానం సహకారంగా ఉంటుందని చెప్పడానికి ప్రయత్నించారు. 'ప్రాంతీయ దేశాలతో స్నేహపూర్వక

సంబంధాలకు ఇరాన్ మద్దతు ఇస్తుంది. కానీ అమెరికన్ దళాలకు ఆతిథ్యం ఇవ్వకుండా వారిని హెచ్చరిస్తుంది' అని పేర్కొన్నారు.మరోవైపు ఇరానియన్ల రక్తానికి ప్రతీకారం తీర్చుకోవడానికి తాము వెనుకాడబోమని మోజ్తాబా ఖమేనీ స్పష్టం చేశారు. స్కూల్‌పై క్షిపణి దాడిలో సుమారు 110 మంది పిల్లలతో సహా168 మంది మరణించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పోరాటాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే లెబనాన్, ఇరాక్, యెమెన్‌తో సహా ఈ ప్రాంతంలోని మిత్ర సాయుధ సమూహాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో



ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ హతమయ్యారు. ఈ దాడుల్లో గాయపడిన ఆయన కుమారుడైన మోజ్తాబా ఖమేనీ తన తండ్రి అధికారాన్ని దక్కించుకున్నారు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్దానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థులు




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 12 మార్చి 6 వ తేదీన మెట్ పల్లి లో జరిగిన జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ మండలం అల్లీపూర్ విద్యార్థులు అండర్ 14 విభాగంలో 60 మీటర్ల పరుగులో మణితేజ, అండర్ 20 విభాగంలో డి.విశ్వేష్ లు ప్రథమ స్థానం సాధించి మార్చి 15 వ తేదీన హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, పీడీ. క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఎంపికయిన విద్యార్థులు ను సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, ఉపాధ్యాయులు అభినందించారు.



## బిజెపి సర్కార్ తోనే పల్లెలు అభివృద్ధి

**- సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

కల్వకుర్తి ఊర్కొండ మార్చి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని మాదారం పరిధిలోని చెన్నాయపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనుల కోసం పాలమూరు ఎంపీ డీకే అరుణ 5 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో మండల అధ్యక్షులు కే. రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పరశురాములు, ఉపాధ్యక్షులు వెంకటేష్ , రవీందర్ , భూత్ అధ్యక్షులు మల్లేష్ ,రవీందర్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి , శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి , శ్రీను , చలపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల అత్యవసర వైద్య సేవల కోసం నూతన అంబులెన్స్

**- ప్రారంభించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**

కల్వకుర్తి, మార్చి 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతన అంబులెన్స్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై అంబులెన్స్‌ను ప్రారంభించారు.సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. మనిషి ప్రాణం ఎంతో విలువైనది.ఈ అంబులెన్స్ ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించగలమని ఆశిస్తున్నాం. ప్రజల ఆరోగ్యం మా మొదటి కర్తవ్యం" అని అన్నారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలను వేగంగా అందించడానికి ఈ నూతన అంబులెన్స్‌ను అందుబాటులోకి తేవాలని స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## అస్మిత కే లో ఇండియా క్రీడా పోటీల్లో సత్తా చాటిన రామాజీపేట్ విద్యార్థినీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 1

కేంద్ర యువజన అండ్ క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అస్మిత కేలో ఇండియా జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రామాజీపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అండర్ 17 కబడ్డీ పోటీల్లో మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు. అలాగే షాట్ పుట్ విభాగంలో రెండో స్థానం సాధించినట్లు తెలిపారు. ఇట్టి బహుమతులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా క్రీడల అధికారి రవికుమార్ చేతుల మీదుగా అందుకున్నట్లు వారు తెలిపారు. కాగా జిల్లా స్థాయి లో రాణించి పాఠశాల, గ్రామ కీర్తిని చాటిన విద్యార్థినిలను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గ్రామ ప్రజా ప్రతినిధులు, యువజన క్రీడాకారులు అభినందించారు.

# ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 12జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజులకు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ పట్టణంలో జర్నలిస్ట్ సేవలు అందించుటకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం అత్యంత అవసరం ఉన్నది. ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రభుత్వానికి అధికారులకు సామాజిక సేవ సంస్థలు, విద్యార్థి, యువజన, కుల తదితర సంఘాల భావ వ్యక్తీకరణ కోసం, సమస్యల పరిష్కారానికి అందరికి అందుబాటులో పాత్రికేయుల సేవలు అత్యవసరంగా మారాయి. ఇట్టి ప్రజా సౌకర్యాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీ స్థలంలో దాదాపు మూడు గుంటలకు తగ్గకుండా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు భూమి కేటాయించవలసిందిగా పురపాలక సంఘం తరుపున తీర్మానం చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించి అట్టి భూమిని కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కమీషనర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల



జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, ఉప అధ్యక్షులు యచామనేని కిరణ్ బాబు, సీనియర్ జర్నలిస్టులు ఎండి ముజఫర్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, వాసం లింబద్రి గంగాధరి సురేష్, సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్, గట్టుపెల్లి నరేష్, ఎండి షాకీర్, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన యువకుడు

**ప్రమాదకర మలుపుల వద్ద కుంభాకార అద్దం ఏర్పాటు**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 12

గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ఒక మంచి ఆలోచనతో ముందడుగు వేసి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు కొక్కు రంజిత్. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన కొక్కు రంజిత్ ప్రమాదకరమైన మూల మలుపుల వద్ద తరచూ జరిగే ప్రమాదాలను నివారించేందుకు కుంభాకార ట్రాఫిక్ అద్దాన్ని ఏర్పాటు చేయాలని ముందుకు వచ్చారు. ఇందుకోసం ఆయన ఒక కుంభాకార అద్దాన్ని గ్రామ సర్పంచ్ కు అందజేశారు. గ్రామ ప్రజల భద్రత కోసం తీసుకున్న ఈ చొరవకు గ్రామస్థులు ఆయనను అభినందించారు.కుంభాకార ట్రాఫిక్ అద్దాలు రోడ్డు భద్రతలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పాలికార్బోనేట్ లేదా యాక్రిలిక్ వంటి మన్నికైన పదార్థాలతో తయారు చేసిన ఈ అద్దాలు బ్లైండ్ మలుపులు, రోడ్డు కూడళ్ల వద్ద ఏర్పాటు చేయబడతాయి. ఇవి సుమారు 160 డిగ్రీల వరకు వైడ్ యాంగిల్ వ్యూ అందిస్తూ డ్రైవర్లు ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు లేదా ఇతర అడ్డంకులను ముందుగానే గుర్తించేందుకు సహాయపడతాయి. దీంతో ప్రమాదకరమైన మలుపుల వద్ద ఢీకొనే ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ మంచి ఆలోచనకు గ్రామస్థులు కొక్కు రంజిత్‌ను



ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో రోడ్డు భద్రతను పెంపొందించడమే కాకుండా, యువతలో సామాజిక బాధ్యతను కూడా పెంచుతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం యువత ముందుకు రావడం ఆనందకరమైన విషయం అని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెందరికో ప్రేరణగా నిలవాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మర్రిపెల్లి శ్రీనివాస్ బోగ రాజు రొట్టె శ్రీధర్ నల్లపు అంజయ్య సోమ అంజిరెడ్డి కంటే నాగభూషన్ రవి భూయయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాధ విద్యార్థుల కోలా హలం మధ్య పాక సతీష్ యాదవ్ జన్మదిన వేడుకలు

**సతీష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కపిల్ కుమార్ అగర్వాల్**




వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

కృష్ణ గోపాల్ సేవా సమితి ఈసీ నెంబర్ పాక సతీష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను అనాధ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అనాధ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి సతీష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థిని విద్యార్థులు ఈ జన్మ దిన వేడుకకు హాజరైన కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ పాక సతీష్ యాదవ్ కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సతీష్ యాదవ్ మా సంస్థలో కష్టపడి పని చేసే వ్యక్తిని వారిని కొనియాడారు. కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులుగా మా కుటుంబ సభ్యులుగా భావిస్తామని తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో సంస్థ కోశాధికారి కృషి అగర్వాల్, జాయింట్ సెక్రెటరీ మనోజ్ గుప్తా, సునీల్ ధారాడే, సురేష్ ధావాలే తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు




# కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అల్పాహారం ఏర్పాటు

**మా సంస్థ సభ్యులు పాక సతీష్ యాదవ్ జన్మదినం సందర్భంగా ప్రసాద వితరణ- కపిల్ కుమార్ అగర్వాల్**



వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం అనాధ పాఠశాలలో కృష్ణ గోపాల్ సేవాసమితి ఈసీ సభ్యులు పాక సతీష్ యాదవ్ పుట్టినరోజు పురస్కరించుకొని అనాధ పాఠశాల విద్యార్థులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టిన శ్రీకృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ వారి సందర్భంగా మాట్లాడుతూ కృష్ణ గోపాల్ సేవాసమితి చేసే ప్రతి సేవా కార్యక్రమాల్లో తన ముందుండి మా కార్యక్రమాల్లో పాల్గొంటూ అనాధలకు, నిరుపేదలకు, అనాధ విద్యార్థులకు, అభాగ్యులకు సేవలు చేస్తున్న మా కమిటీ సభ్యుని పుట్టినరోజు సందర్భంగా అనాధ పాఠశాల విద్యార్థులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు కేక్



కట్ చేసి పాక సతీష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


# విధ్వంస గ్రామాన్ని వికాసం వైపు నడిపిస్తా నన్ను ఆశీర్వదించు స్వామి

**రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు**

**గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తా- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక విధ్వంసానికి గురైన గ్రామ సమస్యలను అభివృద్ధి చేస్తూ వికాసం వైపు నడిపించాలనే నా లక్ష్యాన్ని నెరవేర్చాలని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్న సంస్థాన్ నారాయణపూర్ గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని, మునుగోడు నియోజకవర్గంలో పాటు మా ప్రాంత అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు నారాయణపూర్ గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి







ఒకప్పుడు కాలర్ అనేది అమెరికన్ డాలర్ కంటే విలువైంది. దానిపై సర్వహక్కులూ మగవాడికే ఉండేవి. కాలర్ ఎగరేస్తూ జెండా ఎగరేసినంత గొప్పగా ఫీల్ అయ్యేవాడు. ఇప్పుడు మహిళల ఫ్యాషన్‌లోనూ కాలర్ ఓ భాగమై కూర్చుంది. డ్రెస్ డిజైనర్లు మెలితిరిగిన కాలర్లతో మ్యాజిక్ చేస్తున్నారు. జువెలరీలోనూ భాగం చేస్తున్నారు. ఊలుతోనో, పూసలతోనో హ్యాండ్‌మేడ్ కాలర్ నెక్లెస్ తయారు చేస్తున్నారు. రంగుల హంగులో అవి నవరత్న హారాలతో పోటీపడతాయి. ధర చౌక. ప్రతి సందర్భానికి ఓ హారం కొనుక్కోవచ్చు. మహా తేలిక. ఎంతసేపు ధరించినా చికాకుగా ఉండదు. జపనీస్ పూసలతోనూ అందుబాటులోకి వస్తున్నాయి. కొంత యాంటిక్ లుక్ కూడా తోడవుతున్నది.

# కాలర్ ఎగరేద్దాం



# అసలు తేయాకు ఎలా పుట్టింది?

తేనీరులో రకరకాల వెరైటీలు ఉన్నట్టే.. తేయాకు పుట్టుక వెనుక కూడా టీ పరిమళమంత గొప్ప కథలు పుట్టెడు ఉన్నాయి. బుద్ధుడి కనురెప్పల వెంట్రుకల నుంచి టీ మొక్క ఆవిర్భవించిందని కొందరి వాదన. వీటికి భిన్నంగా మరో కథ చైనా జానపదుల్లో వినిపిస్తుంది. 'దయ' దేవత కరుణతో తేయాకు మొక్కలు పుట్టాయని వాళ్లు బలంగా చెబుతారు. ఈ కథ చైనాలో బోధిసత్వుడి మూలాలను తెలియజేస్తుంది. ఈ గాథకు ఆయన్ను ప్రత్యక్షసాక్షిగా విశ్వసిస్తారు. చైనాలో ఒకానొక ప్రాంతంలో బోధిసత్వుడి కంచు విగ్రహం ప్రతిష్ఠించి ఉన్న పురాతన ఆలయం ఉండేదట. ఓ నిరుపేద రైతు రోజూ వచ్చి ఆ గుడిని శుభ్రం చేస్తుండేవాడు. అయితే ఒకరోజు ఆకస్మికంగా బోధిసత్వుడి విగ్రహం కదిలిందట. దాన్ని చూడగానే రైతు మోకరిల్లి కండ్లు మూసుకోగా.. దయా దేవి లోగొంతుకతో 'ఈ గుడి వెలుపల నీ భవిష్యత్తుకు తాళం చెవి ఉంది. దాన్ని జాగ్రత్తగా కాపాడుకో' అని చెప్పిందట. దిగ్భ్రాంతి నుంచి తేరుకున్న రైతు గుడి బయట వెతకగా ఓ ఎండిపోయిన పొద కనిపించిందట. దానికి పాదుతీసి, రోజూ నీళ్లు పోస్తూ జాగ్రత్తగా సంరక్షించాడు ఆ రైతు. కొన్నాళ్లకు ఆ పొద చివుళ్లు వేసింది. పచ్చగా కళకళలాడింది. ఆ ఆకులు సేకరించి పానీయంగా తాగితే ఎక్కడ లేని ఉత్సాహం వచ్చిందట. ఆ చెట్టు నుంచే చైనాలో తేయాకు మొక్కలు అంతటా విస్తరించాయని కొందరి నమ్మకం. అలా బోధిసత్వుడి ఆలయ ఆవరణలో తేయాకు ఉనికిలోకి వచ్చింది. ఆ దయ గల దేవత సెలవిచ్చినట్టు కొన్ని పరిస్థితుల్లో ఏమీ పాలుపోకుండా బుర్ర బద్దలవుతున్న వేళ.. చిక్కటి టీ తాగితే చాలు! తేనీటి తాళం చెవి ఆలోచనల గవాక్షం తెరిచి.. మస్తిష్కాన్ని

# త్రీడీ రింగ్స్







కళ్ల ముందు త్రీడీ ప్రపంచం కనిపించడం, వర్చువల్‌గా త్రీడీ లోకాన్ని చూడటం, వస్తువుల్ని త్రీడీ ప్రింటింగ్‌లో సృష్టించడమే కాదు%ౌ% ఇప్పుడు ఉంగరాలూ త్రీడీ తరహాలో రూపుదిద్దుకుంటున్నాయి. అంగుళీకాల్లో అమరే ఏనుగులూ, చిలుకలూ, నెమళ్లను ఏకంగా త్రీడీ బొమ్మలా పైకి వచ్చేలా తీర్చిదిద్దుతున్నారు డిజైనర్లు.'త్రీడీ ఫింగర్ రింగ్స్' ఇప్పుడు ఉంగరానికి కొత్త సింగారం! రోజు వారీ ఆభరణాల్లో అగ్రస్థానం అంగుళీకానిదే. పెద్దగా నగలని ఇష్టపడని వాళ్లు కూడా ఉంగరాన్ని గారం చేస్తారు. నాజూగ్గానైనా సరే ఆ నగను అభిమానంగా ధరిస్తారు. ఇక, ఇప్పుడు స్టేట్‌మెంట్ రింగ్‌ల కాలం నడుస్తున్నది. ప్రత్యేకసందర్భాల కోసం, విభిన్నమైన దుస్తుల మీదకి ధరించే ఉంగరాలు పెద్ద సైజులో, రంగులూ, రాళ్లతో చూడగానే ఆకట్టుకునేలా కనిపిస్తాయి. పట్టు చీరల మీదికైనా, వన్‌పీస్‌ల పైకైనా స్టేట్‌మెంట్ రింగ్ డిఫరెంట్ లుక్ ఇస్తుంది. అందుకే ఇవి అన్ని వయసుల వాళ్లనూ కట్టిపడేస్తున్నాయి. వాటిలో